Regd No H NL 16

విడిప్రతి 40 పైసలు

శుక్రవారం 12-12-75

చూడండి! నెల్లూరు
శేష్‌మహల్ లో
దేవుడులాంటి మనిషి
కృష్ణ, మంజుల రోజూ 3 ఆటలు
రంగమహల్ లో
12-12-75నుండి ఉ. ఆటతో ప్రారంభం
పి. ఎ పి వారి
ఆదర్శకుటుంబం
నాగేశ్వరరావు, జయలలిత
ఆదివారము 4 ఆటలు

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 47 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 50

మిద్దెఇల్లు అమ్మబడును
స్టోన్‌హౌస్‌పేట మెయిన్‌బజారులో ముప్పసానివారి 5/806 డోర నెం. మిద్దె ఇల్లు అమ్మబడును వివరము లకు ఈ క్రిందివారితో సంప్రదిం పండి.
డోర నెం. 782
ముప్పసాని సంపత్తుగుప్త,
ప్రొ : ఆంధ్రా హ్యాండ్‌లూమ్
ఇండస్ట్రీస్
రేబాలవారివీధి నెల్లూరు -2

# మంత్రివర్గంలో కూడికలు తీసివేతలు?

## దీక్షిత్ రాడా?

రాష్ట్ర గవర్నరుగా ఉమా శంకర్ దీక్షిత్ రావడంలేదని; కర్నాటక గవర్నరుగా వున్న శ్రీ సుఖాడియా నియమింపబడవచ్చునని వదంతి.

పాప్యులర్‌గావున్న మన ఓబుల రెడ్డిగారినే ఖాయపరచకూడదా?

మంత్రివర్గంలో కూడికలు తీసివేతలు త్వరలో వుండబోతాయని హైదరాబాదులో వదంతిగావుంది. ఈ విషయంలో ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ఢిల్లీ 'క్లియరెన్స్' కూడా పొందాడని అనుకుంటున్నారు

కూడికలకంటె తీసివేతలే ఎక్కువగా వుండవచ్చునేమోనని వూహ. తీసివేతల్లో కడప మంత్రిగారి పేరు మొదటగా వినబడుతున్నది, అటువంటి జాతకులు మరెవరెవరో తెలియడంలేదు.

—



పాండురంగారావు మృతదేహం — అంతిమయాత్రలో శోకతప్తజనం

# ఆత్మాహుతా? ఆత్మహత్యా?

గూడూరులో 5 వేది వొంటికి నిప్పు పెట్టుకోవడం ద్వారా ఆత్మాహుతికి పూనుకొని ఆస్పత్రిలో చేర్చబడిన శ్రీ కా క ర్ల పాండురంగారావు ఆ రోజు రాత్రి 11 గంటలకు కన్నుమూశారు.

మరుసటిరోజు సాయంత్రం ఎలక్ట్రిసిటీ ఉద్యోగులు పాండురంగారావు పార్థివ కాయాన్ని అలంకరింపబడిన లారీలోవుంచి పుష్పవంతో స్మశానవాటికకు తీసుకొనిపోయి అంత్యక్రియలు జరిపారు జిల్లాలోనివారేకాక, బయటనుండికూడా అనేకమంది

-తరువాయి 11 వ పేజీలో

నూతన సంవత్సర శుభాకాంక్షలతో

పూర్ణావారు అందజేయు నూతన కానుక

# పూర్ణా డిపార్టుమెంటల్ స్టోర్సు

( వస్త్రలత ప్రారంభం )

తే 12-12-75 ది శుక్రవారం మధ్యాహ్నం 12-30 గంటలకు

నెల్లూరు సుబేదారుపేట పూర్ణావారి షోరూము మిద్దెపై అందరి అభిరుచులకు సరిపోగల

సిల్కు, కాటన్, ఫారిన్ నైలెక్సు చీరలు. ప్రత్యేకమైన డిజైన్లలో షిఫాన్, చినాన్ చీరలు; 100% పాలిష్టర్ టెర్లిన్, టెరికాటన్, షర్టింగులు; స్ట్రెచ్‌లాన్, టెరిన్. టెరికాటన్, కాటన్ సూటింగ్సు మరియు క్రొత్తరకములైన అమెరికన్ షర్టింగులు అన్నిమిల్లులవారిచే తయారుచేయబడిన అధునాతనమైన డిజైనులలో సరసమైన ధరలకు పూర్ణా డిపార్టుమెంటల్ స్టోర్సులో లభ్యమగునని తెలియజేయుటకు సంతసించుచున్నాము.

మరియు

మహిళల ఫ్యాన్సీ (ఆర్నమెంట్సు) ఆభరణములు, లేసులు, హారములు, బ్రాసరీస్ వగైరా అన్నిరకములు లభ్యమగును.

ప్రజాసేవే మా లక్ష్యం!

పూర్ణావారి క్వాలిటి అను సార్థక నామధేయం మా నూతన వ్యాపారములోను రుచిచూచి ఆదరించగలరని కోరుచున్నాము.

పిల్లలకు రెడిమేడ్ దుస్తులు అన్నిడిజైన్లలో దొరకును.

ముఖ్య గమనిక : 12—12—75 నుండి 20—1—76 వరకు మా షాపులో కొనుగోలుచేసినవారికి స్పాట్ గిఫ్ట్సు యివ్వబడును.

Telephone 1516 P.P.

మేనేజరు : పూర్ణా డిపార్టుమెంటల్ స్టోర్సు.

# పల్లెల్లో ధరలకు ఎమర్జెన్సీ వర్తించదా?

ఆత్యయిక పరిస్థితి ప్రభావం గ్రామాల మీద, ముఖ్యంగా గ్రామాలలో అమ్మబడుతున్న నిత్యావసర వస్తువుల ధరలమీద బొత్తిగా పడలేదని కోవూరు తాలూకా గుండాలమ్మపాళెంనుండి శ్రీ వి. సుబ్బరామ రెడ్డి వ్రాస్తున్నారు. ఆత్యయిక పరిస్థితి సత్ఫలితాలు గ్రామప్రజల అనుభవానికి వచ్చినప్పుడే దాని సార్థకత అని అతను అంటున్నారు. శ్రీ సుబ్బరామరెడ్డి తమ గ్రామంలోవున్న కొన్ని వస్తువుల ధరలను నెల్లూరు ధరలతో పోల్చి పట్టీయిస్తున్నారు-

## జిల్లావార్తలు

| | | గుండాలమ్మ పాళెం | నెల్లూరు |
|---|---|---|---|
| నూనె | కిలో | రూ 7-50 | 5-90 |
| బెల్లం | ,, | రూ 4-00 | 2-30 |
| పెసలు | ,, | రూ 3-20 | 2-10 |
| మినపప్పు | ,, | రూ 3-20 | 2-70 |
| ఆముదం | ,, | రూ 7-00 | 5-00 |

నిత్యావసర వస్తువులు ముఖ్యమైనవి ఇంకా చాలవున్నాయి; ఈ గ్రామస్తుడు నాలుగింటినే పెట్టాడు. అధిక ధరలనేవి పల్లెల్లోనేకాదు; నెల్లూరు టవున్‌లో సందుగొందుల్లోవుండే అంగళ్ళలో చిల్లర ధరలు ఎక్కువగానే వుంటున్నాయి. అందువల్ల అది పల్లెకాని, పట్టణంగాని తనిఖీ చేసేవాడు, చర్యతీసుకునేవాడు లేకుంటే ధరలు ఎక్కువగానేవుంటాయిగదా! ఆత్యయిక పరిస్థితి అంటే మొదట కొంత భయం వుండింది. కాని, ఇప్పుడు అది సడలింది. ఏమైనా పల్లెల్లో ధరల విషయం విచారించడం అవసరమే!

### కిరోసిన్ ధరలు

కిరోసిన్ ధర పెరిగిన తర్వాత జిల్లాలోని వివిధ ప్రదేశాలలో లీటరు గరిష్ఠ ధరను నిర్ణయిస్తూ డి. ఆర్. ఓ. శ్రీ రామచంద్ర ఒక ప్రకటన చేశారు. ఈ ధరలు 1-12-75 నుండి అమలుకు వచ్చాయి.

ఈ ధరలు హోల్‌సేలర్స్ తెచ్చుకునే ప్రదేశాన్ని బట్టి వుంటాయి. స్థూలంగా చెప్పాలంటే జిల్లాలో ఎక్కడైనా లీటర్ కనీసధర రు.1-36; గరిష్ఠధర రు.1-47కు మించి ఏ చిల్లర వ్యాపారీ అమ్మకూడదన్న మాట.

కొన్నిచోట్ల గరిష్ఠ చిల్లర ధరలివి: సూళ్ళూరుపేట 1-36, గూడూరు 1-37, నెల్లూరు 1-38, కావలి 1-40, కోవూరు 1-39, బుచ్చి 1-39, రాపూరు 1-40, ఆత్మకూరు 1-40, ఉదయగిరి 1-42, వెంకటగిరి 1-37 నుండి 1-39 వరకు.

వ్యాపారస్తులు ఎక్కువధర అడిగితే కలెక్టరుగారికి రిపోర్టు చేయండి!

### మల్లాం క్లష్టర్ స్కీము

మల్లాం మిని క్లష్టర్‌స్కీము మంజూరైందని, త్వరలోనే ఎలక్ట్రిసిటీబోర్డు చైర్మన్ శ్రీ నార్ల తాతారావు శంకుస్థాపన చేస్తారని శ్రీ ఎన్. జనార్దనరెడ్డి తెలియచేస్తున్నారు. 6 లక్షల 60 వేల రూపాయలు ఖర్చయ్యే ఈ స్కీము పని మూడు మాసాలలో పూర్తి అవుతుంది.

మూడునెలల్లో విద్యుచ్ఛక్తి సరఫరా పొందే అదృష్టాన్ని నోచుకున్న గ్రామాలివి: మల్లాం, తాడిమేడు, ఆరూరు, ముత్తెంబాక, పిట్టవారిపల్లె, సోమసముద్రం, కల్లూరు. ఈ గ్రామాలకేకాదు, ఆ గ్రామాలకు సంబంధించిన హరిజనవాడలు, మాదిగవాడలకు కూడా విద్యుత్ సరఫరా యివ్వబడుతుంది.

### పొత్తేపాళెం ఋణాలు

పెన్నలో వుప్పు, దోస పైరు పెట్టుకోడానికి నెల్లూరు సిండికేట్ బ్యాంకు మంజూరు చేసిన రూ 15,500 ల మొత్తాన్ని కలెక్టరు శ్రీ సి. అర్జునరావు 66 మంది హరిజనులు గిరిజనులకు 5 తేదీ పంపకం చేశారు. ఈ సందర్భంలో జరిగిన సభకు జిల్లా కాంగ్రెస్-ఇందుకూరుపేట సమితి అధ్యక్షుడు శ్రీ ఆనం భక్తవత్సలరెడ్డి అధ్యక్షత వహించారు. సిండికేట్ బ్యాంకు ఈ హరిజన గిరిజనులకు గత మూడేళ్ళనుండి 4 శాతం స్వల్ప వడ్డీకి అప్పులిస్తున్నది.

కలెక్టరు సిండికేట్ బ్యాంకి సేవలను మిక్కిలిగా కొనియాడారు. పొత్తేపాళెం గిరిజనులు ఆయిల్ ఇంజన్లు వగైరాలు పెట్టుకోడానికి, భూమిని అభివృద్ధి చేసుకోడానికి ఒక సహకారసంఘం స్థాపించాలనే ప్రతిపాదనవుందని, భూమి అభివృద్ధికయ్యే ఖర్చులో 75 శాతం సిండికేట్ బ్యాంకు, కొరవ ప్రభుత్వం యిస్తుందని కలెక్టరు వెల్లడించారు.

సర్పంచ్ శ్రీ కె. మల్లారెడ్డి స్వాగత ప్రసంగంలో అరుంధతీయులకు ఇళ్ళ స్థలాలు ఇవ్వవలసిందని, సాగుకు లాయకీ అయిన 200 ఎకరాల పోరంబోకుభూమిని పేదలకు మంజూరు చేయవలసిందని, హరిజనవాడలకు విద్యుత్తు ప్రసాదించవలెనని విజ్ఞప్తి చేశారు.

భక్తవత్సలరెడ్డి, బ్యాంకు మేనేజరు


—కొరవ 8 వ పేజీలో

## "విజయ్" ఎరువుల ధరలు తగ్గాయి

ప్రజాబాహుళ్యానికి చిరపరిచితమైన "విజయ్" ఎరువుల ఉత్పత్తిదారులగు మద్రాస్ ఫర్టిలైజర్స్ సంస్థ తమ ఎరువుల ధరలను చెప్పుకోతగినంతగా తగ్గించారు. ఈ తగ్గింపు ధరలు డిశంబరు 1, 75నుండి అమలులోకి వచ్చాయి.

లోగడ రు. 136.15 చెల్లించవలసిన విజయ్ 17-17-17 బస్తా ఇప్పుడు రు. 118.19 కే లభిస్తుంది. అలాగే క్రితంలో విజయ్ 24-24-0 బస్తా రు. 148.26 వుండగా, దానికి ఇప్పుడు చెల్లించవలసిన ధర రు 139.22 మాత్రమే. ఈ ధరల్లో అమ్మకపుపన్ను కూడా చేర్చబడింది. కాగా, ఆయా ప్రాంతాల పరిస్థితిని బట్టి ఆక్ట్రాయ్, మునిసిపల్ పన్నులు మాత్రం అదనంగా చెల్లించాలి.

ఈ అధిక ధరల తగ్గుదల రాబోయే పంట కాలాల్లో వ్యవసాయదారుల విజయ్ ఎరువుల కొనుగోలును సులభం చేసి వారి పంటలకు విజయ్ ఎరువుల వాడకాన్ని ఎంతో ఇనుమడింప చేస్తుంది.

Vijey

Introduces a New Type of

**wardrobe**

Largely spacious with several in built improvements

A width of 1025 mm (41″) & a depth of 540 mm (22″)

i. e. 78 × 41 × 22

In addition, the facility of vertically divided inside space

**You can store more clothes than any other**

A hanger-rod for blouses under locker along with the usual rod for *SUITS and DRESSES*

A Choice of three colours

*Olive Green – Special Grey – T. A. Grey.*

And ofcourse, in every wardrobe you get the three-way bolting device and the unpickable Aligarh lock with two stainless steel flat keys

Keeps Your Storefil Looking

NEW FOR YEARS

**And also 10 models of the STOREFIL and the Storefil MINOR are available in early delivery**

Manufacturers

VIJAYALAKSHMI INDUSTRIES

INDUSTRIAL ESTATE, NELLORE-4.

**Dealers**

**VIJEY ENTERPRISES**

8 A. C. Buildings, Trunk Road, NELLORE

# ఇందుకూరుపేట కో ఆపరేటివ్ రూరల్ బ్యాంకు లిమిటెడ్

## ఇందుకూరుపేట.

స్థాపితము : 12-12-1956

19 సంవత్సరములు నిండి 20వ సంవత్సరములో ప్రవేశించుచున్న ఈ శుభసమయమున
మా మెంబర్లకు ఖాతాదారులకు శుభాకాంక్షలతో

పి. నరసిహ్మాం B. Com., H. D. C.
సెక్రెటరి

గునుపాటి సుబ్బరామరెడ్డి
ప్రెసిడెంటు

జక్కా రంగారెడ్డి వైస్ ప్రెసిడెంటు,

జొన్నలగడ్డ నరశింహరావు, పై. బి. రెడ్డి, కూకటి కోదండరామరెడ్డి,
టంగుటూరు వెంకటరమణారెడ్డి. తిక్కవరపు సుబ్బరామిరెడ్డి (డైరెక్టర్లు)

మెంబర్ల సంఖ్య : 2386

| | | | |
|---|---|---|---|
| మెంబర్ల షేరుధనము | రు. 1,94,380 లు | మెంబర్లకు ఇచ్చిన అప్పులు | రు. 14,02,600లు |
| డిపాజిట్లు | రు. 8,68,300 లు | బంగారపు అప్పులు | రు. 1,53,924లు |
| స్టేటుబ్యాంకుల నుండి | రు. 6,53,066 లు | ఇన్‌వెస్టుమెంట్సు : | |
| గవర్నమెంటునుంచి అప్పులు | రు. 8,750 లు | స్టేట్ బ్యాంకు టౌన్‌బ్రాంచిలో | రు. 3,10,950లు |
| | | ఇతరములు | రు. 2,44,310లు |

మెంబర్లకు పంటలు పండించుకొనుటకు, ఆయిల్ ఇంజన్లు, మోటార్లు పెట్టుకొనుటకు అప్పులు ఇచ్చుటయేగాక, అన్నిరకములైన బ్యాంకింగు వ్యాపారములు జరుపబడును. మెంబర్లకు రసాయనిక ఎరువులు మొదలైనవి సరఫరా చేయబడుచున్నవి.

మెంబర్లు, తదితరులు దాచుకొన్న డిపాజిట్లపై ఈ క్రిందివిధముగా వడ్డీ ఇవ్వబడును.

| | |
|---|---|
| 3 నెలల నుంచి 6 నెలల వరకు | 9% |
| 6 నెలల నుంచి 12 నెలల వరకు | 11% |
| 12 నెలల నుంచి 36 నెలల లోపువరకు | 12% |
| 3 సంవత్సరముల పైబడిన డిపాజిట్లకు | 13% |

ప్రతి ఆరునెలలకు డిపాజిట్ పై వడ్డీ చెల్లించబడును.

ఈ బ్యాంకువారి రీ-ఇన్‌వెస్టుమెంటు ప్లాన్‌క్రింద ఈక్రింద తెలుపబడిన కాలములకు ఈవిధముగా చెల్లించబడును.

| కాలము | చెల్లించిన మొత్తం | వచ్చు మొత్తము |
|---|---|---|
| 36 నెలలు | రు. 5,000 | 7,093-16 |
| 60 నెలలు | 5,000 | 8,954-78 |
| 90 నెలలు | 5,000 | 11,983-46 |
| 120 నెలలు | 5,000 | 16,036-40 |

కావున బ్యాంకు ఏరియాలోనుండు మెంబర్లు- నాన్ మెంబర్లు, తమవద్దనున్న మిగులుధనమును బ్యాంకులో చూపబడిన స్కీములలో పెట్టుబడిపెట్టి గ్రామీణ ప్రజానీకానికి, వ్యవసాయాభివృద్ధికి తోడ్పడవలసినదిగా కోరుచున్నాము.

Edited, Printed and Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Press. 170. Thipparajuvari Street. Nellore. A. P.